

www.aksharamtelugudaily.com

సుఫల

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

అనుబంధ సంచిక

సోమవారం, 5 ఆగస్టు 2024 పేజీలు : 4

# విద్య, వైద్యానికి పెద్దపీట..

- గ్రామాల్లో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాల ద్వారా మెరుగైన వైద్య సేవలు
- నెల, నెలన్నర రోజుల్లో ధరణిపై పూర్తి ప్రక్షాళన
- నెలాఖరులోగా రూ. 22 వేల కోట్లతో 4.50 లక్షల ఇందిరమ్మ ఇండ్లు
- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



2లో

ఖమ్మం /తిర్మాలి (అక్షరంన్యూస్)

రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యానికి పెద్దపీట వేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం నేలకొండపల్లి మండలం గువ్వలగూడెం లో రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్ర భవనాన్ని మంత్రి ప్రారంభించారు. అంతకుముందు మంత్రి గువ్వలగూడెం గ్రామంలో రూ. 10 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. గ్రామంలో నేలకొండపల్లి మండలానికి చెందిన 140 లబ్ధిదారులకు రూ. 36,35,000 ల విలువ చేసే చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా పనులు చేపడుతున్నామన్నారు. అంతర్గత సిసిరోడ్లు, డ్రయినేజిల పనులు పూర్తిచేసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఆరు గ్యారంటీల్లో రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి 10 లక్షలకు అధికారం చేపట్టిన నెల రోజుల్లోపే అమలుచేశామన్నారు. గ్రామాల్లో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాల ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. రైతులను రాజులు చేయాలని, రైతు మొఖంలో ఆనందం చూడాలని నెల రోజులలోపే రూ. 31 వేల కోట్లు రైతు పంట రుణమాఫీ చేశామన్నారు.

# బోరు రిపేరు చేయరూ..!

## కాలనీ వాసులకు నీటి సమస్య తీర్చాలి




**మద్నూర్ / (అక్షరం న్యూస్ -కామారెడ్డి ):** గ్రామ పంచాయతీలలో స్పెషల్ ఆఫీసర్లు, పంచాయతీ సెక్రటరీ ల పాలన ఉండటం తో ఎక్కడ పనులు అక్కడ ఉండటం తో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులకు గురికావడం జరుగుతుంది. కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలం మెనూర్ గ్రామ పంచాయతి పాలన కుంటుపడటం తో ప్రజలకు ఇబ్బందులకు గురికావడం జరుగుతుంది. గత 5 రోజుల నుండి సూసైటిలో ఒక బోర్ వైరు చెడిపోవడం తో ఇప్పటి వరకు పంచాయతీ సెక్రెటరీ, మెనూర్ గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ (ఎంపీడీఓ ) పట్టించుకోకపోవడం తో నీటి తంటాలు కాలనీ మహిళలు పడటం జరుగుతుంది. గత 5 రోజుల నుండి చెడిపోయిన బోర్ కు ఉన్నటువంటి నల్లాలకు నీరు రాక పోవడం తో మహిళలు తంటాలు పడటం జరుగుతుంది. కాలనీ వాసుల యొక్క మిగతా2 లో..

# 'సింబా' ప్రీ రిలీజ్ సందడి

**ఓదెల/ పెద్దపల్లి (అక్షరం న్యూస్):** శనివారం హైదరాబాద్ మాదాపూర్ డి కన్వెన్షన్ హాల్లో సింబ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ ఈ ప్రీ రిలీజ్ ఈవెంట్ కార్యక్రమానికి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు రామగుండం ఎమ్మెల్యే ఠాగూర్ మక్కాన్సింగ్ మాజీ రాజ్యసభ సభ్యుడు సంతోష్ కుమార్ హాజరై ప్రీ రిలీజ్ ఈవెంట్ కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ నేపథ్యంలో సంపత్ నంది దాసరి రాజేందర్ రెడ్డి ఇద్దరు ఓదెల మండల కేంద్రానికి చెందిన వ్యక్తులు కావడం సినిమా ఇండస్ట్రీకి ఇది ఒక శుభ పరిణామం సామాన్య కుటుంబం నుండి అంచలంచలుగా ఎదిగి ఒక సినిమాను తీసి స్థాయికి ఎదగడం నిజంగా ఓదెల మండల కేంద్రానికి ఎంతో గర్వకారణం అని పలువురు అన్నారు ఇక ఈ సినిమాలో అనసూయ జగపతిబాబు ప్రధాన పాత్రలో నటించిన చిత్రం దాసరి ప్రొడక్షన్ బ్యానర్ పై సంపత్ నంది దాసరి రాజేందర్ రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మించారు సంపత్ నంది అందించిన ఈ కథకు మురళీ మనోహర్ దర్శకత్వం వహించారు ఈ చిత్రాన్ని ఆగస్టు 9న రిలీజ్ అవుతున్న సందర్భంగా పలువురు ఆనందం వ్యక్తం చేశారు ఈ సినిమా అనసూయ, జగపతి బాబు ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'సింబా'. సంపత్ నంది టీం వర్క్స్, రాజ్ దాసరి ప్రొడక్షన్స్ బ్యానర్ల మీద సంపత్ నంది, దాసరి రాజేందర రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మించారు. సంపత్ నంది అందించిన ఈ కథకు మురళీ మనోహర్ దర్శకత్వం వహించారు. ఈ చిత్రాన్ని ఆగస్ట్ 9న రిలీజ్ చేయబోతోన్నారు. ఈ సందర్భంగా సంపత్ నంది మాట్లాడుతూ.. 'ఈ మూవీ మొదలవ్వడానికి ముఖ్య కారణం ఉదయభాను. గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో భాగంగా ఉదయభాను నన్ను ఛాలెంజ్ చేసింది. ఆ తరువాత వన ప్రియుడు సంతోష్ , మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తలపెట్టిన హరితహారం గురించి తెలుసుకోవడం జరిగిందని అలాంటి టైంలోనే ఈ కథ విన్నా. అందరికీ కనువిప్పు కలిగేలా, ఎంటర్టైన్ చేసేలా, మంచి సందేశం దేశానికి ఇచ్చేలా ఉంటుంది అని మిగతా2 లో..





## ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందుబాటులోకి తెస్తాం..

- 1.36కోట్ల నిధులతో కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రి సౌకర్యాల కల్పనకు శ్రీకారం
- అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి ప్రణాళిక
- తక్షణమే పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే: కూనంనేని సాంబశివరావు

2లో

# విద్య, వైద్యానికి పెద్దపీట..

(మొదటి పేజీ తరువాయి)

ధరణి తో ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని, నెల, నెలన్నర రోజుల్లో ధరణి ని పూర్తి ప్రక్షాళన చేస్తామని అన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరుచేయనున్నట్లు, పాలేరు నియోజకవర్గానికి కొంత ఎక్కువ ఇండ్లు ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. నెలాఖరులోపే రూ. 22 వేల కోట్లతో 4.50 లక్షల ఇందిరమ్మ ఇండ్లు కట్టబోతున్నట్లు ఆయన అన్నారు. పేదవారికి ఇండ్ల స్థలాల పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. సీఎంఆర్ఎఫ్ కొరకు దరఖాస్తు చేసిన నెల లోపు మంజూరు చేయనున్నట్లు ఆయన అన్నారు. ఆడబిడ్డల, రైతుల మొఖంలో ఆనందం చూడడం కోసం ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి అన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఆరోగ్య ఉప కేంద్రం వద్ద మొక్కలు నాటారు. అనంతరం మంత్రి చెన్నారం గ్రామంలో రూ. 10 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. కూసుమంచి క్యాంపు కార్యాలయంలో కూసుమంచి మండలానికి సంబంధించి 161 మంది లబ్దిదారులకు రూ. 46.20 లక్షల విలువ చేసే సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర నీటిపారుదల కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. బి. మాలతి, ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## వేగంగా సీఎంఆర్ఎఫ్ చెక్కుల మంజూరు..



**ఖమ్మం/తల్లాడ ఆగస్టు 4 (అక్షరంన్యూస్):** కూసుమంచి/నేలకొండపల్లి: పేదల ఆరోగ్య భద్రతే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. నేలకొండపల్లి మండలం గువ్వలగూడెంలో 140మందికి రూ. 38.33లక్షలు, కూసుమంచిలోని క్యాంపు కార్యాలయంలో 161మందికి రూ. 46.20లక్షలు మొత్తం రూ. 84.53లక్షల విలువ చేసే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... పేదల ఆరోగ్యానికి ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా తమ ప్రభుత్వం వచ్చిన కొద్దికాలంలోనే ఆరోగ్యశ్రీని విజయవంతంగా అమలు చేస్తోందని అన్నారు. ఇంకా ఇలా సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక భరోసాను అందిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం పేదల వైద్యానికి కూడా దబ్బులు వెచ్చించలేదని, తాము నిధులు కేటాయించి మంజూరు చేయిస్తున్నామని అన్నారు. ఇకపై జాప్యం నెలకొనకుండా సీఎంఆర్ఎఫ్ చెక్కులను రోగి దరఖాస్తు చేసుకున్న నెలరోజుల్లోపే చెక్కు మంజూరయ్యేలా ప్రణాళిక రూపొందిస్తామని ప్రకటించారు.

**విపక్షానిది అవివేకం..**

కాంగ్రెస్ వచ్చింది నీటి, కరెంట్ కష్టాలు వచ్చాయంటూ విపక్ష బీఆర్ఎస్ నాయకులు విమర్శించారని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక వర్షాలు పుష్కలంగా కురిసి ప్రాజెక్టులన్నీ నిండాయన్న సంగతి గ్రహించకపోవడం వారి అవివేకానికి నిదర్శనమని అన్నారు. కరెంట్ కోతల ఊసే లేకుండా చేశామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, కూసుమంచి, నేలకొండపల్లి ఎంపీపీలు బాణోతు శ్రీనివాస్, వజ్జా రమ్య, మాజీ ఎంపీపీ జూకూరి గోపాలరావు, కాంగ్రెస్ మండలాధ్యక్షులు మట్టె గురవయ్య, నాయకులు శాఖమూరి రమేష్, మంకెన వాసు, కొడాలి గోవిందరావు, ఎంపీటీసీ వంగూరి ఉష, చంద్రశేఖర్, బోయిన వేణు, పెంద్ర అంజయ్య, రాం రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ముస్లిం ఖబ్రిస్థాన్‌కు కేటాయించిన స్థలాన్ని స్వాధీనపర్చాలి

**- ఏయస్జే అధ్యక్షుడు షేక్ అబ్దుల్ కరీం**




**భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / ఆగస్టు 4 / అక్షరం టౌన్ న్యూస్ :** కొత్తగూడెం పట్టణంలో ముస్లిం ఖబ్రిస్థాన్ కు అలాగే చుంచుపల్లి మండలం లో ముస్లిం ఖబ్రిస్థాన్ కు కేటాయించిన స్థలాలను వెంటనే ముస్లిం సమాజానికి స్వాధీనం చేయలని అహలే సున్నత్వల్ జామాత్ కమిటీ జిల్లా అధ్యక్షులు షేక్ అబ్దుల్ కరీం ప్రభుత్వాన్ని కోరారు. కొత్తగూడెం లోని సంఘం కార్యాలయంలో జరిగిన కార్యవర్గ సమావేశం లో కరీం మాట్లాడుతూ గత శాసనసభ్యుడు వనమా వెంకటేశ్వరరావు చొరవతో ఈ రొండు ప్రాంతాల్లో కేటాయించిన ఖబ్రిస్థాన్ స్థలలకు సంబంధించిన ప్రోసిడింగ్ అసెంబ్లీ ఎన్నికల కోడ్ కారణంగా ఆగిపోయిందని, కలేక్టర్ వద్ద పెండింగ్ ఉన్న ఈ ప్రోసిడింగ్స్ ను వెంటనే ముస్లిం సమాజనికి అప్పగించాలని తద్వారా ఈ రోండు ప్రాంతాల్లో ముస్లింల గ్రేవ్ యర్డ్ సమస్య తీరుతుందని కరీం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏయస్జే ప్రధాన కార్యదర్శి షేక్ యఖుబ్ ఖాద్రీ, ఖమర్, హుస్సేన్ ఖాన్, షమిఉద్దీన్, కీమత్ మియ, షేక్ నయిం చిష్తి, అడ్వకేట్ సాదిక్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందుబాటులోకి తెస్తాం..

**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ ఆగస్టు.04/ అక్షరం న్యూస్:** కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రిలో నెలకొన్న సమస్యల శాశ్వత పడనున్నాయని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పేర్కొన్నారు. కొత్తగూడెం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు పేర్కొన్నారు. ఈసందర్భంగా రూ. 1.36కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు. ఈ మేరకు తక్షణమే పనులు ప్రారంభించి పూర్తిచేయాలని ఆర్ అండ్ బి, మున్సిపల్ శాఖ, వైద్య శాఖ అధికారులను ఆదివారం ఆదేశించారు. ఆస్పత్రిలో విద్యుత్ సరఫరాకు సంబందించిన మరమ్మతులకు రూ. 38లక్షలు , ఆస్పత్రి మరమ్మతులు, దయాలసిస్ కేంద్రం, ఆపరేషన్, ఐసియు గదుల పూర్తిస్థాయి మరమ్మతులు, సౌకర్యాల కల్పనకు రూ. 50లక్షలు, పారిశుద్ధ్య సమస్య పరిస్కారానికి డ్రైనేజి నిర్మాణం, ఇతర మరమ్మతులకు రూ. 48లక్షలు మంజూరు కాగా ఈ నిధులతో తక్షణమే పనులు ప్రారంభం చేయాలని ఆదేశించారు. ఆస్పత్రిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజి వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు కూనంనేని తెలిపారు. మంజూరైన రూ. 48 లక్షల నిధులతో ఆస్పత్రి మరమ్మత్తులు, డ్రైనేజి నిర్మాణం చేపట్టనుండగా మరికొంత నిధులు మంజూరి సాధించి పూర్తిస్థాయిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజి నిర్మాణం చేపట్టనున్నామన్నారు. త్వరలో పనులు పూర్తిచేయించి ప్రజలకు మెరుగైన ప్రభుత్వ వైద్యాన్ని అందుబాటులోకి తెస్తామని కూనంనేని తెలిపారు.

## బోరు రిపేరు చేయరూ..!

(మొదటి పేజీ తరువాయి)

సమస్యలు ఎవరు కూడా పట్టించు కోకపోవడం తో నీటి కష్టాలు తీవ్రత ఏర్పడటం జరుగుతుంది. నిత్యం కోసం వాడుకోవడానికి నీళ్ల కోసం మహిళలు, పెద్దలు, పిల్లలు బిందెలు పట్టుకొని నీటి కోసం అన్వేషణ చేయడం జరుగుతుంది. ఇటు గ్రామ పంచాయతీ పాలకుడు కానీ, గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ కన్నెత్తి చూడకపోవడం తో పలు కాలనీలలో రహదారులు గుంతమయంగా ఏర్పడం తో బురదలా నుండి పాఠశాల విద్యార్థులు కాలనీ వాసులు నడవడం జరుగుతుంది. మురికి కాలువలు తీయక వర్షాకాలం మూలంగా మోరీలు బోర్లీ మోరి నీళ్లు రహదారుల పై రావడం తో దుర్వాసనలో కాలనీ ప్రజలు నడవడం జరుగుతుంది. ఇంటి ముందర బురదలు ఏర్పడటం, మురికి కాలువ దుర్వాసనతో కుటుంబ సభ్యులు నానా తంటాలు, అనారోగ్యలకు గురికావడం జరుగుతుందని కాలనీ వాసులు తమ యొక్క బాధలను తెలియజేయడం జరుగుతుంది. ఎన్నికలు వస్తేయ్ రాజకీయ నాయకులు పార్టీ గెలుపు కోసం మా యొక్క ఓట్లను వాడుకోవడం తప్ప కాలనీ లో ఏర్పడుతున్న సమస్యలు ఒక్కరు కూడా పట్టించుకోకపోవడం జరుగుతుందని తెలిపారు. ఒక మోటార్ రిపేరు కానీ వాటికీ కావలసిన కరెంటు వైరు పెట్టకుండా కాలనీ వాసులకు ఇబ్బందులు కలుగే విధంగా పాలన అందించడం ఎంతవరకు సమంజసం అని కొనియాడుతున్నారు. ఇప్పటికైనా గ్రామ స్పెషల్ అధికారిణి, పంచాయతీ సెక్రెటరీ తక్షణమే కాలనిలోని నీటి సమస్యలు తీర్చాలని కోర్కోవడం జరుగుతుంది. నిర్లక్ష్యం వహిస్తేయ్ కాలనీ మహిళలు అందరు నీటి బిందెలు తీస్కొని గ్రామ పంచాయతీ ముందర ధర్నా, నిరసనలు తెలుపడడం జరుగుతుందని తెలిపారు.

## సింబా సినిమా ప్రీ రిలీజ్ సందడి

(మొదటి పేజీ తరువాయి)



ఈ నేపథ్యంలో వెంటనే మా నిర్మాత రాజేందర్ రెడ్డికి మంచి మాస్ కమర్షియల్ కథలు చెప్పాను. లాభాలు వస్తాయని చెప్పా. కానీ మా నిర్మాత మాత్రం సింబా కథను ఎంచుకున్నారు. సమాజానికి మంచి చేయాలనే, ఏదైనా తిరిగి ఇవ్వాలనే ఉద్దేశంతోనే ఈ చిత్రం చేశారు. అలాంటి మంచి వ్యక్తి కోసం ఈ సినిమా పెద్ద హిట్ అవ్వాలి. సినిమా నిర్మాణంలో సాయం చేసిన పూర్ణ, రాఘవ గారికి థాంక్స్. సైంటిఫిక్‌గా హెల్ప్ చేసిన కిషోర్ గారికి, స్క్రిప్ట్ ఐడియా ఇచ్చిన విజయ్ గారికి థాంక్స్. ఈ చిత్రం ఆగస్ట్ 9న రాబోతోంది. ఏ ఒక్కర్నీ నిరాశపర్చదు. ఓదెల మల్లికార్జున స్వామి ఆశీస్సులతో అందరినీ మెప్పిస్తుంది. ఈ సినిమాను చూస్తే వందకు వంద మార్కులు వేస్తారు' అని అన్నారు. ఈ నేపథ్యంలో డైరెక్టర్ మురళీ మనోహర్ మాట్లాడుతూ.. 'సింబా చాలా కొత్త కథ, కొత్త పాయింట్‌తో రాబోతోంది. సంపత్ నంది అద్భుతంగా కథ రాశారు. నేను దర్శకత్వం వహించాను. ఇంత మంచి ప్రాజెక్ట్‌ను దాసరి రాజేందర్ నిర్మించేందుకు ముందుకు వచ్చారు. ఆయన విజన్‌కు ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు ఎల్లప్పుడూ మా వెంట ఉండి సహకారం అందించారు. నాకు ఈ ప్రయాణంలో తోడుగా నిలిచిన నా ఫ్యామిలీకి థాంక్స్. జగపతి బాబు గారి డెడికేషన్ చూసి నేను ఇన్ స్పైర్ అయ్యాను. అనసూయ గారి నటన చూసి షాక్ అయ్యాను. నాకు సహకరించిన యూనిట్ బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు తప్పకుండా ఈ సినిమా అందర్నీ మెప్పిస్తుందని అన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ సోదరులు సంపత్ నంది దాసరి రాజేందర్ రెడ్డి ఇద్దరు పెద్దపల్లి నియోజకవర్గం లోని ఓదెల మండల కేంద్రానికి చెందినవారు కావడం గర్వకారణం అని వీరిద్దరూ కలిసి హరితహారం పై ఈ సింబ సినిమా తీయడం చాలా సంతోషకరమని తప్పకుండా ప్రభుత్వం కూడా మొక్కలు నాటేందుకు అన్ని చర్యలు తీసుకుంటుందని మొక్కలను బతికేయడం మన బాధ్యతగా ప్రతి ఒక్కరు చొరవ తీసుకోవాలని అన్నారు ఈ సందర్భంగా రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ సింబ సినిమా ప్రజల మన్నలను పొందుదని రాబోయే రోజుల్లో 20 లక్షలకు పైగా మొక్కలు నాటి చూపిస్తానని అన్నారు ఈ సందర్భంగా ఓదెల మండలంలోని జీలకుంట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పత్తి మాలతి సమ్మిరెడ్డి మాట్లాడుతూ నిజంగా మా ఊరు వ్యక్తులు ఇంత గొప్పవారు అయ్యారంటే ఎంతో అదృష్టమని దాసరి రాజేందర్ రెడ్డి గ్రామంలో అనేక సేవా కార్యక్రమాలు బడికి గుడికి కాకుండా ఇతర సేవా కార్యక్రమాలు ఎప్పటికీ ముందుంటాడని ఎల్లవేళలా మా గ్రామానికి అన్నివేళలా కంటికి రెప్పలా కాపాడుకునే వ్యక్తి రాజేందర్ రెడ్డి అని అన్నారు అలాంటి వ్యక్తి సినిమా ఇండస్ట్రీకి రావడం చాలా సంతోషకరమని మా గ్రామానికి మంచి పేరు సంపాదించిన వారికి ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు అదేవిధంగా హరితహారం మీద సినిమాలు తీయడం కాక మా గ్రామంలో కూడా హరితహారం చేపట్టాలని హరితహారం కోసం ప్రభుత్వాలు కృషి చేస్తూనే ఉన్నాయని నాటే మొక్కల కంటే కొట్టేసే మొక్కలే ఎక్కువగా ఉన్నాయని ప్రతి ఒక్కరు మొక్కలు పెంచాలని ఇలాంటి సందేశాన్ని ఇస్తూ తీసిన చిత్రాన్ని ప్రేక్షకులు ఆదరిస్తారని అన్నారు కార్యక్రమంలో చిత్ర యు టీం సభ్యులు మరియు ఇతర ప్రేక్షకులు పాల్గొన్నారు.

## నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలలో కొలిపాక అభిజ్ఞ ప్రతిభ

**- అభినందించిన కరీంనగర్ మున్సిపల్ మేయర్ యాదగిరి సునీల్‌రావు**



**పెద్దపల్లి టౌన్ ఆగస్టు 04 అక్షరం న్యూస్ :** కరీంనగర్ జిల్లా కేంద్రంలోని రాజశ్రీ కన్వెన్షన్ లో ఆదివారం కరాటే ఫెడరేషన్ ఆఫ్ షాడోకాన్ ఇండియా అనుబంధ కరీంనగర్ జిఆర్ఆర్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో జానపద కళాకారుడు ఫ్రీడమ్ ఫైటర్ గౌరు నారాయణరెడ్డి మెమోరియల్ కప్ ఫస్ట్ నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ 2024 పోటీలు నిర్వహించారు ఈ పోటీలలో పెద్దపల్లి ట్రినిటీ సీబీఎస్ఈ పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు పాల్గొనగా పెద్దపల్లి మున్సిపల్ కౌన్సిలర్ కొలిపాక శ్రీనివాస్ కవిత దంపతుల కూతురు కొలిపాక అభిజ్ఞ కటా విభాగంలో ఉత్తమ ప్రతిభ ప్రదర్శించి గోల్డ్ మెడల్ సాధించడం జరిగింది కరాటే కటా విభాగంలో అత్యుత్తమ ప్రదర్శనతో గోల్డ్ మెడల్ సాధించిన కొలిపాక అభిజ్ఞకు కరీంనగర్ మున్సిపల్ మేయర్ యాదగిరి సునీల్ రావు అభినందించారు అనంతరం వారి చేతుల మీదుగా గోల్డ్ మెడల్ మెమొంటో అందజేశారు ఈ కార్యక్రమంలో కే ఎఫ్ఎస్ ఇండియా ప్రెసిడెంట్ ఏకెఎఫ్ డబ్ల్యూకెఎఫ్ కోచ్ టోర్నమెంట్ చీఫ్ టెక్నికల్ డైరెక్టర్ జీకే గణేష్.టోర్నమెంట్ టెక్నికల్ డైరెక్టర్ ఎన్ఎస్ఎస్ కెఓఐ ఇండియా చీఫ్ వి రవీందర్ కుమార్ టోర్నమెంట్ చీఫ్ ఆర్గనైజర్ రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి కిక్ బాక్సింగ్ టెక్నికల్ సెమినార్‌లో పాల్గొన్న మాస్టర్ దివ్య కుమారి

**- ప్రెసిడెంట్ రామాంజనేయులు , జనరల్ సెక్రెటరీ మహిపాల్ చేతుల మీదుగా రఫ్రి ప్రశంసా పత్రాన్ని అందుకున్న గగ్గూరి దివ్య**

**రాజన్న సిరిసిల్ల/వేములవాడ, ఆగస్ట్ - 04 (అక్షరం న్యూస్):**




హైదరాబాదులోని మియాపూర్ లోశనివారం రోజున స్థానిక తైక మార్షల్ ఆర్ట్స్ అకాడమీ నందు తెలంగాణ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో జాతీయస్థాయి రిఫరీ టెక్నికల్ సెమినార్ నిర్వహించడం జరిగింది ఇట్టి సెమినార్ కి సిరిసిల్ల జిల్లా నుండి స్పోర్ట్స్ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ సిరిసిల్ల డిస్టిక్ వేములవాడ ట్రెసిడర్ మాస్టర్ దివ్య కోచ్ లు పిట్టల లత, పాల్గొని అత్యంత ప్రతిభ చూపించి ప్రశంసా పత్రాలను పొందడం జరిగింది వకో ఇండియా కిక్ బాక్సింగ్ ఫెడరేషన్ నుండి ఇంటర్నేషనల్ రెఫ్రి సీమ షైన్ ఈ టెక్నికల్ సెమినార్ని వివరించడం జరిగింది తర్వాత ఇట్టి సెమినార్ను పాల్గొన్న ,గగ్గూరి దివ్య ,పిట్టల లత విజయవంతంగా పూర్తి చేయడం జరిగింది తర్వాత రఫ్రి ప్రశంసా పత్రాన్ని ఇంటర్నేషనల్ రెఫ్రి సీమా షైన్ మరియు తెలంగాణ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రామాంజనేయులు అలాగే జనరల్ సెక్రెటరీ మహిపాల్ చేతుల మీదుగా అందుకోవడం జరిగింది వీరిని కిక్ బాక్సింగ్ డిస్ట్రిక్ట్ సెక్రటరీ వోడ్యాల శ్రీనివాస్ అభినందించారు

# విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని పోస్ట్ కార్డు ఉద్యమం



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఆగష్టు -04(అక్షరం న్యూస్ ):** విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని మండల స్వర్ణ కారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు చింతోజు బాలయ్య ఆధ్వర్యంలో సంఘ సభ్యులు స్థానిక శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి పోస్ట్ కార్డు రాసి పోస్ట్ చేశారు. ఈ సందర్భంగా చింతోజు బాలయ్య మాట్లాడుతూ మండల ము లో ఆదర్శ,జూనియర్ కళాశాలలో విద్యార్ధిని విద్యార్థులు 450మంది ఇంటర్ చదువుతున్నారని వారిని దృష్టిలో పెట్టుకొని తక్షణమే ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసి,పేద విద్యార్థుల భవిష్యత్తుకు ప్రభుత్వం బాటలు వేయాలన్నారు. ఇంటర్ విద్య తర్వాత దూర ప్రాంతాలకి వెళ్లి చదవలేక విద్యార్థులు విద్యకు దూరం అవుతున్నారని,ఆవేదన వ్యక్తం చేశారు డిగ్రీ కళాశాల కొరకు అనేక సంవత్సరాలుగా పోరాటం చేస్తున్న ఫలితం లేదన్నారు. ఎన్నికల సమయంలో డిగ్రీ కళాశాల కొరకు హామీలు ఇచ్చి వాటిని రాజకీయం కోసం వాడుకుంటున్నారే తప్ప ముస్తాబాద్ కు మాత్రం డిగ్రీ కళాశాల మాత్రం రావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైన డిగ్రీ కళాశాల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని, లేనిపక్షంలో ఉద్యమాలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో చింతోజు బాలయ్య, చింతోజు ఈశ్వరయ్య, సంతోష్ చారీ, శ్రీనివాస్ చారీ, భాస్కర చారీ, వెంగళం సత్య నారాయణ, చేపూరి రవి, వెంగళం రాజు, మరుపాక నరేష్, వెంగళం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం





**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఆగస్ట్ -04(అక్షరం న్యూస్ ):** ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పిస్తూ ముస్తాబాద్ ఎస్ ఐ సి హెచ్ గణేష్ ఆధ్వర్యంలో ఆదివారం అవగాహన కార్యక్రమంను స్థానిక ముస్తాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా డ్రెస్ కోడ్ ధరించాలని... వాహన కండీషన్ రోజు పరిశీలించాలని సూచించారు. పరిమితికి మించి ప్రయాణికులను తీసుకెళ్లకూడదని... అలా తీసుకువెళ్తే చట్టపరంగా జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలు నడపరాదని పేర్కొన్నారు. ఆటో డ్రైవర్లు తమ ఆటోలను నడిపే సమయంలో తప్పకుండా నిబంధనలు పాటించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు, నిబంధనలకు విరుద్ధంగా ఆటోలను నడిపి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దన్నారు. తమ వెనక కుటుంబ సభ్యులు ఆధారపడి ఉన్నారని గుర్తుపెట్టుకుని ఆటోలు సురక్షితంగా నడుపుకోవాలన్నారు. లైసెన్సులు తప్పకుండా తీసుకోవాలన్నారు. రాత్రి, పగలు ప్రజలకు సేవలు అందిస్తున్న ఆటో డ్రైవర్లు అభినందనీయులన్నారు. ట్రాఫిక్ నిబంధనల ప్రకారం ఆటోలను తోలి అభివృద్ధి బాటలు వేసుకోవాలన్నారు. ఆటో రిజిస్ట్రేషన్ నెంబర్ కనబడేలా ఉండాలన్నారు. నూతన చట్టాలపై అవగాహన ఉండాలని తెలియజేశారు. అనంతరం నూతన ఎస్.ఐ గా బాధ్యతలు స్వీకరించిన గణేష్ కి ఆటో డ్రైవర్లు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. ఈ సమావేశంలో ఆటో యజమానులు,డ్రైవర్లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు నిర్మాణ పనుల నిర్వహణలో నిర్లక్ష్యం తగదు

**- కారుకొండ టు.. పోస్ట్ ఆఫీస్ సెంటర్ బైపాస్ రోడ్డు మరమ్మత్తులు చేపట్టండి**

**- సింగరేణి సిఎండిని కలిసి వినతిపత్రం అందజేసిన కూనంనేని**



**భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం/ ఆగస్టు.04/ అక్షరం న్యూస్ :** బొగ్గు రవాణా చేస్తున్న టిప్పర్ లారీలతో అధ్వాన్నంగా మారిన ఇల్లందు ఆర్ అండ్ బి రోడ్డులు కలిపే కారుకొండ టు పోస్ట్ ఆఫీస్ వరకు వున్నా సింగరేణి రోడ్డును తక్షణమే పునర్నిర్మించాలని, అవసరమైన చోట్ల మరమ్మత్తులు చేపట్టాలని సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ బలరాంను కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు కోరారు. సింగరేణి భవన్లో సిఎండిని కలిసిన కూనంనేని వినతిపత్రం అందించి సమస్యను వివరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నిత్యం వందలాదిగా బొగ్గు టిప్పర్లు రాకపోకలు సాగిస్తుండటంతో రోడ్డు ధ్వంసమై ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని, ప్రధానంగా కోర్ట్ నుంచి హేమచంద్రాపురం క్రాస్ రోడ్డు వరకు పెద్ద సంఖ్యలో గుంతలు ఏర్పడి రాకపోకలకు అంతరాయం కలుగుతోందని తెలిపారు. తన ప్రతిపాదనపై సిఎండి సానుకూలంగా స్పందించారని, త్వరలో నిధులు మంజూరి చేసి రోడ్డు పునర్నిర్మాణపనులు చేపట్టేందుకు హామీ ఇచ్చినట్లు కూనంనేని తెలిపారు.

?దమ్మపేట సెంటర్ టు కుంటినాగులగూడెం రోడ్డు పనులు చేపట్టండి కూనంనేని

పాల్వంచ దమ్మపేట సెంటర్ నుంచి కుంటినాగులగూడెం ప్రధాన రహదారి మరమ్మతులు, పునర్నిర్మాణ పనులు చేపట్టాలని ఆర్ అండ్ బి అధికారులను కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు ఆదేశించారు. రోడ్డు ధ్వంసమై రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోందని, తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని, ప్రజలు, వాహనదారుల ఇబ్బందులను పరిగణలోకి తీసుకొని రోడ్డు పనులు చేపట్టాలని, పనుల నిర్వహణలో నిర్లక్ష్యం తగదన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం ఎస్టీల ఏబిసిడి వర్గీకరణ చేపట్టాలి

**- సుప్రీంకోర్టు తీర్పును రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి**

**- తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోకిని రాజు డిమాండ్**




**జ్యోతి నగర్ ఆగస్టు 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** సుప్రీం కోర్టు తీర్పును అమలు చేస్తూ రాష్ట్రప్రభుత్వం ఎస్టీ ల ఏబీసీడీ వర్గీకరణ చేయాలని తెలంగాణ ఆదివాసీ ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోకిని రాజు డిమాండ్ చేసారు. తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం పెద్దపల్లి జిల్లా కన్వీనర్ బిజిలి సతీష్ ఆధ్వర్యంలో రాష్ట్ర నాయకులు మొదటిసారిగా గోదావరిఖని ప్రాంతానికి వచ్చిన సందర్భంగా వారికి ఆదివారం గోదావరిఖని చౌరస్తాలో అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించారు. అనంతరం ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు లోకిని రాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కోనేటి రాజు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎస్టీ లలో 13, 14 తెగలు ఉన్నాయని అందులో కొన్ని ఉపకులాలు పూర్తిగా ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడి ఉన్నాయని తెలిపారు. వెనుబడిన వారికి ప్రభుత్వ ఫలాలు సరిగా అందడం లేదని అన్నారు. ఉప కులాలలో ఇల్లు,భూములు, ఉద్యోగం, ఉపాధి లేని కుటుంబాలు ఉన్నాయని తెలిపారు. ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన ఉప కులాలకు న్యాయం జరిగేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్టీ ల ఏబీసీడీ వర్గీకరణ చేపట్టాలని వారు డిమాండ్ చేసారు. లేదంటే ఉప కులాలను కలుపుకొని ఆందోళన కార్యక్రమాలు చెప్పాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసీ ఎరుకల సంఘం రాష్ట్ర యూత్ కన్వీనర్ రేవెల్లి రాకేష్, జిల్లా కన్వీనర్ బిజిలి సతీష్ , జిల్లా కో - కన్వీన అంగిడి కుమార్, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు కూతాడి శ్రీనివాస్ , మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు దుద్యాల బాపు , నాయకులు కెమసారం సారయ్య, లోగిని ఎల్లయ్య, మానుపాటి రవి, గోదావరిఖని కన్వీనర్ సార్ల పోశం, కో కన్వీనర్, అంగిడి సమ్మయ్య, ఎన్టిపిసి కన్వీనర్ రేవెల్లి సంపత్, మానుపాటి అంజి, సార్ల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుని జన్మదిన వేడుకలు



**కామారెడ్డిజిల్లా/ఎల్లారెడ్డి/ఆగస్టు 4/అక్షరం న్యూస్:** కామారెడ్డి జిల్లా బీబీపేట మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ జన్మదిన వేడుకలు ఆదివారం ఘనం గా నిర్వహించారు. కామారెడ్డి జిల్లా కేంద్రం లో జై గౌడ ఉద్యమం కార్యాలయం లో ఆ యన జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ ప్రజల సేవ చేయడానికి అన్ని వేళలా ముందు ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జై గౌడ జిల్లా అధ్యక్షులు మురళి గౌడ్,సిద్దా గౌడ్ , హరీష్, భాస్కర్, నర్సింలు, ప్రవీణ్ రెడ్డి, తదితరులు పాల్గొ న్నారు.

# పాలిటెక్నిక్ విద్యలో స్పాట్ అడ్మిషన్లు ప్రారంభం

**- ప్రిన్సిపాల్ సలాహుద్దీన్**




**మద్నూర్ / ఆగస్టు 04(అక్షరం న్యూస్ - కామారెడ్డి ):** నిజామాబాద్ జిల్లా బోధన్ కేంద్రంలోని ఆర్కే కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ కళాశాలలో పాలిటెక్నిక్ కోర్సుల కొరకు మేనేజ్మెంట్ కోటాలో స్పాట్ అడ్మిషన్లు నిర్వహించడం జరుగుతుందని ప్రిన్సిపాల్ మొహమ్మద్ సలాహుద్దీన్ తెలిపారు. 10 వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు, విద్యార్థినీయులు పాలిటెక్నిక్ మూడు (3) సంవత్సరాల కోర్సు కొరకు మైనారిటీ కళాశాలలో మేనేజ్మెంట్ కోటాలో అడ్మిషన్లు పొంది ఉజ్వల భవిష్యత్తు ఏర్పాటుచుకోవాలని తెలిపారు. కళాశాలలో రెండు రకాల కోర్సులు అందుబాటులో ఉన్నాయి అని తెలిపారు. 1) డిప్లొమా ఇన్ సివిల్ ఇంజనీరింగ్ (డిసిఈ ), 2) డిప్లొమా ఇన్ ఎలక్ట్రికల్ మరియు ఎలక్ట్రానిక్ ఇంజనీరింగ్ ( డి. ఈఈఈ ) కోర్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. 10వ తరగతి పాసైనా విద్యార్థులు డిప్లొమా కోర్సులో చేసి నిత్య జీవితంలో ఉపాధి తో పాటు ఉన్నత స్థానాలు సాధించాలని కోరారు. మైనారిటీ (ముస్లిం ) విద్యార్థులతో పాటు ఇతర కులానికి చెందిన విద్యార్థులు కూడా మేనేజ్మెంట్ స్పాట్ అడ్మిషన్ కొరకు ఈ నెల 14వ తేది వరకు అప్లయ్ చేసుకొని పాలిటెక్నిక్ లో ప్రవేశాలు పొందాలని కోరారు. ఈ రెండు డిప్లొమా కోర్సు నేర్చుకున్న వారు డైరెక్టుగా బిటెక్ లో రెండవ సంవత్సరం లో అడ్మిషన్ పొందవచ్చునని తెలిపారు. అలాగే ఈ పాలిటెక్నిక్ కోర్సు ద్వారా మంచి ఉపాధి అవకాశాలు ఆయా రంగాలు 1) స్టాఫ్ వేర్, 2) ఇంజనీరింగ్, 3) ఇరిగేషన్, 4) పబ్లిక్ హెల్త్, 5) రైల్వే, 6) ఎయిర్ లైన్స్, 7) ట్రాన్స్ పోర్ట్, 8) గనులు, 9) ఇండియన్ ఆర్మీ, 10) నేవి, 11) ఆర్టీసీ, ట్రాన్స్ కో, పవర్ గ్రిడ్, జెన్ కో, బి. హెచ్. ఈ. యల్, బి. డి. యల్, 12) బి. ఈ. యల్, 13) బి. ఎస్. యన్. యల్, 14) డిఫెన్స్, 15) యన్. టి. పి. సి, మొదలైన పలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ, ప్రవేటు కంపెనీలు, కార్పొరేట్ సంస్థలలో సూపర్ వైజర్ స్థాయి ఉద్యోగా అవకాశాలు మరియు స్వయం ఉపాధి పరలుగా రాణించవచ్చునని తెలిపారు. తేది ఆగస్టు 14 తేది లోపల 10వ తరగతి ఉత్తీరనులైన విద్యార్థులు పాలిటెక్నిక్ కళాశాలలో స్పాట్ మేనేజ్మెంట్ సిటు కొరకు అడ్మిషన్లు పొంది బంగారు భవిష్యత్తుకు అడ్మిషన్లు పొంది ముందడుగు వేయాలని కోరారు. కాలేజీలో అనుభవం కలిగిన లెక్చరర్ల ద్వారా కళాశాల మంచి వాతావరణం లో విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు.

## ప్రభుత్వ వైద్యుడిని పరామర్శించిన మాజీ జడ్పిటిసి



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా ఆగస్టు 4 అక్షరం న్యూస్ :** పెద్దపల్లి జిల్లా నిట్టూరు గ్రామంలో డాక్టర్ మహేందర్ నివాసంలో జడ్పిటిసి వంగల తిరుపతి రెడ్డి వారి బాగుతగలను అడిగి తెలుసుకున్నారు. ఇటీవల విధులు నిర్వహించుకొని తిరుగు ప్రయాణంలో రోడ్డు మార్గం మధ్యలో డాక్టర్ మహేందర్ పై దాడి చేసిన దుండగులను ఎంతటి వారైనా సరే వదిలేయడం జరగదని వారిని వెంటనే కఠినంగా శిక్షించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మంగపేట మాజీ సర్పంచ్ బుర్ర సదానందం గౌడ్, పందిళ్ళ మాజీ ఎంపిటిసి ధూపం సంపత్ కుమార్, దర్శుల రవి, తదితరులు డాక్టర్ మహేందర్ గారి ని పరామర్శించడం జరిగింది.

## అసెంబ్లీ సమావేశాల్లో అన్ని పార్టీలకు సమానంగా అవకాశాలు



**జ్యోతి నగర్ ఆగస్టు 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** నిన్నటి వరకు జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో అన్ని పార్టీల నాయకులకు ప్రజా సమస్యలపై మాట్లాడే అవకాశం కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించిందని, కానీ బీఆర్ఎస్ నాయకులకు ఇచ్చిన సమయాన్ని వృధా చేశారు రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు. ఆదివారం గోదావరిఖని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.గత ప్రభుత్వం చేసిన తప్పిదలను కప్పి పుచ్చే ప్రయత్నం బీఆర్ఎస్ నాయకులు చేశారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు భరోసాను కల్పిస్తూ జాబ్ క్యాలెండర్ ను ప్రవేశపెట్టడం జరిగిందని, ప్రభుత్వం ఏర్పడిన తరువాత 35 వేల మందికి ఉద్యోగాలు కల్పించడం జరిగిందన్నారు. అలాగే అంతర్జాతీయ స్థాయిలో క్రీడలకు ప్రోత్సాహం అందిస్తమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారన్నారు. రామగుండం లో నూతన విద్యుత్ కర్మాగారం తో పాటు కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావించానని, స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని రాజ్ ఠాకూర్ తెలిపారు.రామగుండంలో 800 విద్యుత్ ఉత్పత్తి పవర్ ప్లాంట్ ను ఏర్పాటు చేస్తాం అన్నారు.రుణమాఫీ భారత దేశ చరిత్రలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేయడం జరిగింది కేవలం కాంగ్రెస్ పార్టీకి మాత్రమే సాధ్యమైంది అని చెప్పారు.ఈ ప్రెస్ మీట్ లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ మహంకాళి స్వామి రాజేష్ మహమ్మద్ రాజిరెడ్డి పెద్దెల్లి ప్రకాష్ నాయకులు కార్పొరేటర్లు వివిధ విభజన అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## సంకీర్తన భజన బృందానికి ప్రశంసలు




**జనగామ న్/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), ఆగస్టు 4:** తిరుపతి తిరుమల దేవస్థానంలో జరిగిన అఖండ హరినామ సంకీర్తనలో జనగామ జిల్లా రఘునా తపల్లి మండలం ఫతేషాపూర్ గ్రామానికి చెందిన శ్రీఅభయాంజనేయ స్వామి అధ్యాత్మిక భజన బృందం సభ్యులు పాల్గొన్నారు. బృందం అధ్యకుడు హింగె మైసారావు సారథ్యంలో తిరుమలలో రెండు రోజుల పాటు భక్తి భావంతో అధ్యాత్మిక భజనలు చేసి ఆలయ ప్రధాన అర్చకులచే ప్రశంసలు అందుకున్నారు. ఈ సందర్భంగా మైసారావు మాట్లాడుతూ తిరుమల ఆలయ నిర్వాహకుల ఆహ్వానం మేరకు హరినామ సంకీర్తనలో తాము పాల్గొన్నామని. ఆదివారం హరినామ సంకీర్తనలు మ గిశాయని తెలిపారు. అధ్యాత్మిక కళలను రెండు తెలుగు రాష్ట్రాలు పోత్సహించాల్సిన అవసరం ఉందని అన్నారు. కార్యక్రమం లో అధ్యాత్మిక బృందం సభ్యులు పేర్వారం సుధాకర్, రవీందర్, దుడుక యాదగిరి, గాజులపాటి నానాజీ, హింగె అరుణ, పేర్వారం ఉర్మిళాదేవి, ఇందిర తదితరులు పాల్గొన్నారు.